

2 లో..

## సేవల్లో పారదర్శకత పాటించాలి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 16 మార్చి 2026 పేజీలు : 14


## మైనార్టీ సోదరులకు తోపా పంపిణీ

షారాజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు



**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఆదివారం తోపా కిట్లు గ్రామ సర్పంచ్ కంతి మధు ముస్లింలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు, మదర్ డైరీ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు సుమలత సంతోష్ గౌడ్, మొరిగాడి శ్రీను, దూడల చంద్రశేఖర్, సత్యనారాయణ, మహేందర్, మల్లయ్య, సంతోష్ ,శ్రీనివాస్ ,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం...

## అక్కడికక్కడే ముగ్గురు మృతి

**నాంపల్లి,మార్చి,15(ప్రజాజ్యోతి)**

:మండలంలోని రేఖ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వస్త్రం తండా సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన తీవ్ర విషాదం నెలకొంది. నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లెపల్లి నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు





మార్గంలో ఏపీ 24 టిసి 5299 అను నంబర్ గల ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది ప్రయాణికులను తీసుకొని చింతపల్లి వైపు వెళుతుండగా, మధ్యాహ్నం సమయంలో వెనుక వైపు నుంచి ఏపీ 29యు 7795 నంబర్ గల ఇటుకల లోడ్ తో వస్తున్న లారీ బలంగా ఒక్కసారిగా ఆటోను ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కొర్ర బద్య(57), కొర్ర మాన్సింగ్ తండా గ్రామం, చింతపల్లి మండలం, సంతోష్ ఖలీఫా,(40) బీహార్ రాష్ట్రం, బండారు ఇస్సాక్ (55) బాపట్ల జిల్లా కు చెందినవారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సూర్యాపేటలో మినిస్టర్

# వైట్ షోరూం ప్రారంభం



2



2

## లయన్ శత్రయ్య జన్మదినం సందర్బంగా పేదలకు చీరల్లు పంపిణీ, అన్నదానం

## ఘనంగా పొలిమేర

# ముత్యాలమ్మ తల్లి జాతర

### హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

2



# సేవల్లో పారదర్శకత పాటించాలి

**వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**లక్కారంలో 'శ్రీ వెంకటేశ్వర' పెట్రోల్ బంకు ప్రారంభం**

**చౌటుప్పల్, మార్చి 15 (ప్రజా జ్యోతి ):**

వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడంతో పాటు సేవల్లో పారదర్శకత పాటించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ హెచ్‌పీ పెట్రోల్ బంకు ను ఆదివారం ఆయన రిబ్బన్ కట్



చేసి ఘనంగా ప్రారంభించారు ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాహనదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా నిర్వాహకులు పనిచేయాలన్నారు. ఇంధనం కొలతల్లోనూ, నాణ్యతలోనూ ఎక్కడా రాజీ పడకుండా పారదర్శకత పాటిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని బంకు నిర్వాహకులు మంగళరాపు శ్రీనివాస్ రెడ్డి, గుంతపల్లి ప్రవీణ్ కుమార్ రెడ్డిలకు సూచించారు. నానాటికీ పెరుగుతున్న రవాణా అవసరాల దృష్ట్యా, లక్కారం వంటి ప్రాంతాల్లో ఆధునిక సదుపాయాలతో కూడిన పెట్రోల్ బంకులు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. ?ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్లు బద్రి గాలయ్య, పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, సూర్వి నరసింహ, బోయ దేవేందర్, కొలను శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడా సైదులు గౌడ్ పాల్గొన్నారు.

# సూర్యాపేటలో మినిస్టర్ వైట్ షోరూం ప్రారంభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 15(ప్రజాజ్యోతి):వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించి వారి మన్ననలను పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్ సిఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినిస్టర్ వైట్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు.తెలుగు రాష్ట్రాలలో నూతన కలెక్షన్స్, వివిధ వెరైటీలతో మెన్స్ అండ్ కిడ్స్ వేర్ లో మినిస్టర్ వైట్ పరంపర ప్రత్యేక గుర్తింపును పొందిందన్నారు.మినిస్టర్ వైట్ వారు తమ స్టోర్ ను సూర్యాపేటలో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. వినియోగదారుల ఆదరణతో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం మినిస్టర్ వైట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సురేష్ రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తమకు 62 స్టోర్లు ఉన్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 8వ షోరూంను సూర్యాపేటలో ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు.లేటెస్ట్ డిజైన్స్, ట్రెడిషనల్, ఫంక్షన్ వేర్స్ తమ ప్రత్యేకత



అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు,సంద్రపాటి విజయ్ కుమార్,కొనతం రాజేష్,శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త గండూరి శంకర్, నాయకులు ఫారూఖ్, రాచకొండ శ్రీనివాస్, కంపెనీ తెలంగాణ,ఏపీ రీజినల్ మేనేజర్ బాలసుబ్రమణ్యం,ఈబీఓ మేనేజర్లు దినేష్,శర్వానాన్, మగేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర

## హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**దామరచర్ల , మార్చి 15,( ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రమైన దామరచర్ల శివారులో వేంచేసియున్న శ్రీ పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నాలుగు గ్రామాల ప్రజలకు పొలిమేరగా ఉన్న ముత్యాలమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా భక్తులు ఆరాధిస్తారు. అమ్మవారి జాతరను ప్రతిఏటా అనవాయితీగా నిర్వహిస్తారు. ఈ జాతరకు దామరచర్ల తో పాటు తాళ్ల వీరప్ప గూడెం ,ఇర్కిగూడెం, వీర్లపాలెం,నర్సాపురం, రాజగట్టు తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కొరకు ఆలయ నిర్వాహకులు అన్నదానం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమంనిర్వహించారు

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ హాజరు :-**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న పొలిమేర



ముత్యాలమ్మ తల్లి ప్రజలనుసుఖశాంతులతో చల్లగా కాపాడాలని కోరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంటు రేణుక సిరి, మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, నాగు నాయక్, గాలం వెంకన్న యాదవ్, కర్ణం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# లయన్ శత్రయ్య జన్మదినం సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ, అన్నదానం

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి ):**

సామాజిక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన వాసవి క్లబ్ గ్రేటర్ ఐపిసి శత్రయ్య, పద్మ ల జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ దంపతుల చేతుల మీదుగా ఆర్టీసీ మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను అందజేశారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈశ్వరమ్మ, గ్రేటర్ వాసవి క్లబ్ సెక్రటరీ చీదళ్ల శ్రీనివాస్, దేవకి సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి లో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం



నాంపల్లి,మార్చి,15(ప్రజాజ్యోతి)

:గ్రామాభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, గ్రామపంచాయతీలో ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా కార్మికులు ఎంతో కృషి చేయడం జరుగుతుందని నాంపల్లి పట్టణ గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం నాంపల్లి పట్టణ గ్రామపంచాయతీ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానించి, కిట్లు పంపిణీ చేశారు. వారి సేవలను అభినందించారు.గ్రామాభివృద్ధి పారిశుధ్య కార్మికుల కృషి పై ఆధారపడి ఉంటుందని అన్నారు. కార్మికులు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి సేవలు గ్రామానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

## గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి



ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో రంజాన్ మాసం వేల ముస్లిం సోదరులకు బీర్ల ఫౌండేషన్ సహకారంతో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోప కిట్టు గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి ,గ్రామ శాఖ అధ్యక్షులు భీమ గానీ శ్రీనివాస్, వార్డు సభ్యులు కొలిపాక సత్యనారాయణ, అంజిరెడ్డి, కాల్ సెంటర్ చైర్మన్ రాములు మాజీ ఎంపీటీసీ రామలయ్య, మండల ఓబీసీ అధ్యక్షులు మధు, సీనియర్ నాయకులు యాదగిరి ,వేణు ,అశోక్, రాజశేఖర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘము నూతన అధ్యక్షులు గా కుళ్ళ చంద్ర శేఖర్



ఆలేరు, మార్చి 15 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పెట గ్రామం లో నూతన కురుమ సంఘము ఎన్నికలు ఆదివారం బీరప్ప గుడి ఆవరణం లో పెద్ద కురుమ వస్పరి ఐలయ్య,పూజారి కుళ్ళ సిద్దులు ఆధ్వర్యంలో నూతన బహదూర్ పెట కురుమ సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా కుళ్ళ చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కర్రె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కుళ్ళ బిక్షపతి, కోశాధికారి కర్రె సిద్దిరాజు, రాజు, వెంకటేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలి

## విజ్ఞానం ,వినోదం , ఆనందం లక్ష్యాలను క్లబ్ నెరవేర్చాలి

## కోదాడ పబ్లిక్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం లో ఏక గ్రీవ తీర్మానాలు

## నూతన పాలక వర్గం ఎన్నిక కు నామినేషన్ లు





కోదాడ టౌన్, మార్చి15 ( ప్రజా జ్యోతి):

చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్నారు. ఆది వారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విజ్ఞానం వినోదం ఆనందం లక్ష్యాలతో ఏర్పడ్డ క్లబ్ ఆ లక్ష్యాలను ముందుకు సాగే విధంగా సభ్యులు సహకరించాలన్నారు. క్లబ్ సామాజిక సేవలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు.ఈ సందర్భంగా గత రెండేళ్ల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమాఖర్చుల వివరాలను కార్యదర్శి నివేదికలో కార్యదర్శి రాంబాబు సభ్యుల ముందు చదివి వినిపించారు. కార్యదర్శి నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదించారు. నూతన పాలకవర్గానికి ఎన్నికల అధికారిగా ఎస్ ఆర్ కె మూర్తి వ్యవహరిస్తూ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలు పదవులకు పలువురు నామినేషన్లు వేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, చిన్నపరెడ్డి, ఆవుల రామారావు, భారత రెడ్డి, సత్తిబాబు, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, వేణుగోపాలరావు, కారు మంచి సత్యనారాయణ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఎయిర్ ఫోర్స్ వెంకట్ రెడ్డి, కొత్త బ్రహ్మయ్య, కత్రం సీతారాం రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి



కోదాడ టౌన్,మార్చి15 (ప్రజా జ్యోతి):

పెట్రోల్ నిల్వలను దోచుకునేందుకు అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం కోదాడలోని ఎమ్మెస్ కళాశాల ప్రాంగణంలో అమెరికా ఇజ్రాయిల్ తో కలసి ఇరాన్ పై జరుపుతున్న సంయుక్త దాడి నేపథ్యం... భారత దేశ ఆర్థిక వ్యవస్థ పై దాని ప్రభావం..... అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ..ఇరాన్లో అను ఆయుధాలు తయారు చేస్తున్నార నే అభియోగంతో దాడి చేసి అకారణంగా పాఠశాలలు ఆసుపత్రులపై దాడి చేసి పసిపిల్లలను, సాధారణ ప్రజలను చంపటం దుర్మార్గమన్నారు . ఆపరేషన్ ఎపిక్యూరీ ఆపరేషన్ మిడ్ నైట్ ల పేరుతో రెండు దేశాలు ఇరాన్ సార్వభౌమత్యాన్ని దెబ్బతీయటం, విధ్వంసం చేయడం ఆయిల్ వంటి నిక్షేపాలను తమ దేశానికి తరలించకు పోయి ఇరాన్ లో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చేస్తున్న కుట్రలో భాగమే యుద్ధం అన్నారు.., రెండు దేశాల దాడుల ఫలితంగా ఇరాన్ హోర్మోజ్ జల సంధి ని మూసి వేయడం జరిగిందని, దీంతోభారతదేశంలో సహా అన్ని దేశాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు..యుద్ధం కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినటం ఖాయమన్నారు.. పశ్చిమ ఆసియా లో శాంతిని నెలకొల్పే విధంగా ప్రపంచ ప్రజలురెండు దేశాలపై వత్తిడిని పెంచడానికి ముందుకు రావాలని వేదిక కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి రామ నరసయ్య, 10వ వార్డ్ కౌన్సిలర్ మామిడి రామారావు,టీఆర్ఎస్ నాయకుడు షేక్ నయుం, పొనుగోటి కోటయ్య, పాకనాటి రాఘవరెడ్డి,జె ఆర్ కె మూర్తి, అరుణోదయ ఉదయగిరి, అంజయ్య, నారపరాజు హరికిషన్ రావు జలంధర్, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న మండల నాయకులు.

నడిగూడెం ,మార్చి 15 , ప్రజా జ్యోతి:

పెదింటి ఆడపడుచులను ఆదుకోటమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు అన్నారు.ఆదివారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలానికి చెందిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 30 మంది లబ్ధిదారులకు అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, బృందావనపురం,చాకిరాల, వల్లాపురం ఎక్లాస్క ఖాన్ పేట, ఎక్లాస్ ఖాన్ పేట తండా సర్పంచులు కంభంపాటి సరిత, చిర్ర రమ్య నాగేందర్, కేశగాని సరిత లక్ష్మణ్, నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటనారాయణ,నాయకులు పల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు,కాసాని శివలింగం,బాణాల నాగరాజు,భారీ వెంకన్న,సైదా నాయక్,వీరబాబు అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలే దేశ ప్రగతికి సోపానాలు

## గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్



**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయిలో ఉంటూ ఈ దేశానికి సేవ చేస్తున్నారని అందువల్ల గ్రామంలోని విద్యార్థులని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలకి విద్యార్థులని పంపిస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులని గ్రామంలోని పాఠశాలకి పంపాలని పాఠశాల మరియు విద్యార్థుల మౌలిక వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పాఠశాల, విద్యార్థుల ప్రగతి కోసం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిదంగా గ్రామ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇదే విధమైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి గూడెంలో రంజాన్ తోఫా పంపిణీ



**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో రంజాన్ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు తోపా నిత్యవసర సరుకులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ జ్ఞానేంధర్, వాడు సభ్యులు మల్లేష్ ,శేఖర్ ,రామకృష్ణ, నాయకులు ఎల్లయ్య, సత్తయ్య ,ఆంజనేయులు ,సత్తయ్య ,కృష్ణ ,ప్రభు ,ఉపేందర్ ,యాదగిరి, పరమేష్ ,సాయిరాం ,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిబిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్

**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

చాలా రోజుల నుండి భూ పోరాటం జరుగుతుందని ఇప్పటికైనా పేదలను ప్రభుత్వం ఆదుకొని ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో భారత



కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుడిసెల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, కందుల మధు, భవాని సంపత్ పార్వతి ,సంధ్య ,మౌనిక ,ప్రవీణ్ ,బిక్షపతి ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే టోర్నమెంటు లో తుంగతుర్తి విద్యార్థుల ప్రతిభ

**తుంగతుర్తి, మార్చి 15, (ప్రజా జ్యోతి):**

వినోద్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో ఆదివారం జరిగిన కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో తుంగతుర్తి విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు సుమన్ ఫోటో ఖాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ బొంకూరి అరుణ తెలిపారు.తుంగతుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్లో తుంగతుర్తి పట్టణంలోని సుమన్ ఫోటో కం కరాటే అకాడమీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించినట్లు తెలిపారు, ఈ మేరకు ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగేందర్ మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగిందన్నారు.ఈ టోర్నమెంట్లో తుంగతుర్తి కి చెందిన మెంత బోయిన లాస్య, అండర్ 12 విభాగంలో లో సిల్వర్ మెడల్, నీలం ధన్విన్ సాయి పటాస్ విభాగంలో గోల్డ్ మెడల్, పాలడుగు అవంతిక, నీలం శ్రీధైత్య సిల్వర్ మెడల్స్ మరియు మందుల మణిచంద్ అండర్ 14 విభాగంలో సిల్వర్ మెడల్ బయ్యా. ఉమేష్, భయ్యా. హర్షిత, హిమాన్ను కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్స్. రెడ్డి బోయిన ప్రణీత, భార్గవి సిల్వర్ మెడల్స్ కటాస్ విభాగంలో సాధించినట్లు తెలిపారు.







# టంగుటూరు గ్రామంలో సర్పంచ్ అనిల్ ప్రత్యేక చొరవ

**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం టంగుటూరు గ్రామంలో స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.గ్రామంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు సర్పంచ్ వారి తల్లిదండ్రులను స్వయంగా కలుసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలను వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ కోరుతున్నారు. “మన ఊరు -- మన బడి” అనే భావనతో గ్రామంలోని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని సర్పంచ్ పిలుపునిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఎంతో అవసరమని తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమానికి టంగుటూరు గ్రామ హై స్కూల్ హెడ్మాస్టర్ రమా మేడం కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి స్పందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. గ్రామస్థుల సహకారంతో టంగుటూరు ప్రభుత్వ పాఠశాలమరింత అభివృద్ధి చెందాలని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ “బడిబాట” కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



# ఆలేరులో వివాహ వేడుకకు హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాపయ్య



**ఆలేరు మార్చి 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో దత్తారపు నరేష్ కోడలు వివాహ వేడుకకు మేడి పాపయ్య మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందిస్తూ దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి, జిల్లా ఇన్చార్జి కూరెళ్ళ రమేష్, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా పార్కింగ్ ప్రెసిడెంట్ సంగీ స్వామి, నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల శ్రీను, మండల అధ్యక్షులు ముద్రపాక కృష్ణ, గుట్ట మండలాధ్యక్షుడు శ్రీకాంత్, భువనగిరి మండల అధ్యక్షుడు బాలరాజు, పంగ దశరథ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై దృష్టి సారించిన వార్డు కౌన్సిలర్

**హాలియా,మార్చి15(ప్రజా జ్యోతి)**

మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలోనే అసలైన రాజకీయ నాయకత్వం ఉంది అని నిరూపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన దగ్గర నుంచి వార్డు సమస్యలు తెలుసుకుంటూ తన సమస్యలు గా భావిస్తూ చైర్మన్ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను




మున్సిపల్ సిబ్బంది సహాయంతో తొలగించి డ్రైనేజీ కాలువలకు మరమత్తులు చేయించారు.కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,నరేష్,సాయి, అజ్జుదారం,వెంకన్న,సత్యం,శ్రీను హరీష్,భద్రయ్య,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో మంచి పేరు తెచ్చుకోవాలి

## మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తాకు హైదరాబాద్‌లో ఘన సన్మానం



**మోత్కూరు మార్చి 15 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన వైశ్య ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు , వెంకటేశ్వర్లు, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కాల్వ సుజాత సూచించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం, తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని వైశా హాస్టల్శ్రీ లో వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తాను మెమొంటో అందజేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయాలని, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న గుప్తా గత కొన్నేళ్లుగా ప్రజల్లో ఉండి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల నాయకులు, వైశ్య ప్రతినిధులు అభినందించారు. వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభలో తనను సన్మానించడం పట్ల నిర్వాహకులకు వెంకన్న గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంజి రాజమౌళి, సెంట్రల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా పాలసీదారులకు మార్చి నెల సువర్ణ అవకాశం

## సీనియర్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఎస్ఎస్ శ్రీనివాసరావు




**కోదాడ టౌన్,మార్చి15 (ప్రజా జ్యోతి):**

ఆర్థిక సంవత్సరం ముగింపు మాసమైన మార్చి నెలలో కొత్తగా జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోవడం ద్వారా పాలసీదారులు అనేక ప్రయోజనాలు పొందవచ్చని సీనియర్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఎస్.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నెలలో పాలసీ తీసుకోవడం వల్ల ఒక సంవత్సరం బోనస్ వెంటనే లభిస్తుందని, అలాగే ఒక ఏడాది వయస్సు తగ్గి ప్రీమియం భారం కూడా తగ్గుతుందని వివరించారు. 'డేటింగ్ బ్యాక్' సౌకర్యం ద్వారా నచ్చిన తేదీని ఎంచుకునే వీలుందని, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సెక్షన్ 80సి కింద రూ. 1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని కుటుంబానికి తగిన జీవిత, ఆరోగ్య భీమా భద్రత కల్పించాలని కోరారు.

# నమిల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత.

రాజాపేట మార్చి 15 (ప్రజా జ్యోతి )రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు లిబీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ల సహకారంతో ముస్లిం సోదరుల కుటుంబాలకు ఆదివారం రంజాన్ తోఫా కిట్ పంపిణీ జరిగింది ముస్లిం కుటుంబ సభ్యులు బీర్ల ఐలయ్య కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సిద్దులు, కొలిపాక యాదగిరి, బత్తిని యాదగిరి, పాండు, లోకేష్, బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# సింగారం గ్రామ సమస్యలు తీర్చాలని వినతి పత్రం సమర్పించిన. సర్పంచ్

రాజాపేట,మార్చి 15(ప్రజా జ్యోతి )రాజాపేట మండలంలోని సింగారం గ్రామ సమస్యలు తీర్చాలని సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను గ్రామస్తులు ఆదివారం కలిశారు. గ్రామంలోని కీలక అభివృద్ధి సమస్యలను వివరిస్తూ సర్పంచ్ కొండ ప్రమీల పండరి, వార్డు సభ్యులు వివరించారు. కల్వర్టులు, డ్రైనేజీ వ్యవస్థలు, సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు.రాజాపేట నుండి సింగారం వరకు రోడ్డు మరమ్మతులు, కొత్త పంచాయతీ కార్యాలయం, మహిళా భవనం నిర్మాణం, పాఠశాల సరిహద్దు గోడ నిర్మాణం



చేపట్టాలన్నారు. లావుని పట్టా భూములను పట్టాలుగా మార్చాలని, రెడ్డి చెరువు కాలువ ద్వారా నీటిని మళ్లించాలని కోరారు. అలాగే సింగారంకు యాదగిరిగుట్ట నుండి రాజపేటకు వచ్చే బస్సు మధ్యాహ్నం నడపాలని జగదేవ్పూర్,గజ్వేల్ వరకు బస్సులు నడపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను కోరారు. కరుణాకర్ రెడ్డి, బాల నర్సయ్య, కనకయ్య, మహేష్ ప్రభాకర్ పవన్ ఉన్నారు.

# ఎంపీ చామలను కలిసిన రఘునాథపురం పద్మశాలి నాయకులు

రాజాపేట, మార్చి 15 (ప్రజా జ్యోతి



)రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమస్యల గురించి రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెళ్లి శ్రవణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ,పవర్ లూమ్స్ త్రిప్టు పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిప్ట పథకం మే 2025 ముగిసి 10 నెలలు కావస్తున్నా ఇంకా ప్రారంభం కాలేదని త్రిప్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి ప్రారంభించాలని చేనేత కార్మికులకు 8% డిపాజిట్ చేస్తే ఖాతాకు ప్రభుత్వం16% జమ చేస్తున్నదని ( 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరారు , అదేవిధంగా ఏపీ లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించిందన్నారు , హైశీడ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని అదేవిధంగా తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో కమిషనర్ తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ చామలను చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెళ్లి శ్రవణ్ కుమార్ నేత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పద్మశాలి నాయకులు బింగి రమేష్ నేత, సామల భాస్కర్ నేత, కటకం పాండు నేత, ఆడపు భాస్కర్ నేత, కటకం హరినాథ్ నేత, భోగ పాండు నేత, భోగ సిద్ధులు నేత, బల్ల హరీష్ నేత లు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలి వెళ్లిన మండల ప్రజలు



నాంపల్లి, మార్చి,15(ప్రజా జ్యోతి):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నాంపల్లి మండల ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగింది. నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 32గ్రామ పంచాయతీల నుండి 732 మంది కంటి పరీక్షలకు వెళ్లారు. 242 మంది కంటి ఆపరేషన్ కు ఎంపిక కాగా, 122మందిని కంటి ఆపరేషన్ కై హైదరాబాద్ పంపించారు. మరో 120 మందికి ఈనెల 21 లేదా 22న కంటి ఆపరేషన్ కు పంపిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య , జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు , నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, వార్డ్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతలా కొండల్, బీసీ మండల మహిళా అధ్యక్షురాలు బిరుదొజు యాదమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండలం కాంగ్రెస్ నాయకులు, ఆశ వర్కర్లు క్యాంప్ ఆఫీస్ కు తరలి వెళ్లారు.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపి చామల**

**ఎమ్మెల్యే కుంభం డిప్యూటీ తహసీల్దార్**

**సఫియోద్దీన్ సేవలు భేష్ అని మెచ్చుకున్న**

**ఎమ్మెల్యే ఎంపి డిప్యూటీ కలెక్టర్ కృష్ణ రెడ్డి**

**భువనగిరి,మార్చ్ 15**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సఫియొద్దీన్ ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వం,ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన, కొనసాగుతుందని ప్రజా పాలనలో మైనార్టీలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా,మరియు,బ్యాంకు లింకేజీ లేకుండా,వ్యక్తిగత రుణాలు అందజేయడం జరిగిందని.. తెలిపారు.అలాగే ఆత్మకూరు రెవెన్యూ,కార్యాలయానికి వచ్చే ప్రజలకు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం,అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న డిప్యూటీ తహెసిల్దార్ సఫియోద్దీన్ సేవలు భేష్ అని అభినందనలు తెలిపారు.



# కాన్షీరాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ**

**ఘనంగా కాన్షీరాం 92వ జయంతి వేడుకలు**





చౌటుప్పల్, మార్చి 15 ( ప్రజా జ్యోతి ) : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం ఆశయ సాధన కోసం కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ లో కాన్షీరాం 92వ జయంతి వేడుకలను మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ నాయకులతో కలిసి కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, రాజకీయ అధికారమే మాస్టర్ కీ అని నమ్మి కాన్షీరాం చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో బహుజన రాజ్యాధికారం కోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బలంగా పనిచేయాలని సూచించారు. కాన్షీరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసుల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద ధర్నా

మోత్కూరు మార్చి 15 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ధర్నాలో పాల్గొన్న వీఆర్ఏవారసులు 61 సంవత్సరాల వీఆర్ఏ వారసుల జేఏసీ పిలుపు మేరకు ఇంద్ర పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వీఆర్ఏ వారసులు పాల్గొన్నారు. అధ్యక్షులు, జక్కుల ఎల్లయ్య ఆధ్వర్యంలో బత్తిని కిషోర్, గొడుగు మచ్చగిరి, అంబటి ఎల్లేష్ తదితరులు ధర్నాలో పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్, కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏ వారసుల సమస్యలు న్యాయబద్ధమైనవని, వారి హక్కుల సాధనకు తాము అండగా ఉంటామని తెలిపారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏ వారసుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వీఆర్ఏల వారసులు పాల్గొన్నారు.



# కవి, గాయక, కళాకారులను గౌరవిస్తే.. సమాజం సుభిక్షంగా ఉంటుంది...!

– పుల్లాభట్ల వెంకటరామ శర్మ

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి ):**

కవులను, గాయకులను, కళాకారులను ఇక్కడ సమాజం గౌరవిస్తుందో అక్కడ సమాజం సిరి సంపదలు,శుభాలతో వర్ధిల్లుతుందని, కవిత్వాన్ని, కళలను ఆదరించే సమాజం ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటుందని త్యాగరాయ గాన పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షుడు,రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుల్లాభట్లవెంకటరామశర్మ అన్నారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ – 2026 జాతీయస్థాయి పద్య నాటక,సాంఘిక నాటక పోటీలు ఆదివారం ఏడవ రోజు సిఐటియు జిల్లా నాయకుడు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి , కె ఎన్ ఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పందిరి రవీందర్ లతో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో కవులకు కళాకారులకు పెద్దపీట వేశారు.కాబట్టే ఆనాటి కాలముసస్యశ్యామలంగా కొనసాగిందన్నారు .సమాజం లో పేరుకుపోయిన అవినీతి ఏరులై పారుతుంది. వాటిని నివారించ గల శక్తి ఒక్క నాటికల ద్వారానే తప్ప మరో మార్గం లేదన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై వారం రోజులుగాజాతీయస్థాయి పద్య,సాంఘిక నాటిక పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు . మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని అందుకు ప్రభుత్వం తరఫునుండి కూడా చేయూత అందించాలని కోరారు . ఏ ఒక్కరో పూనుకుంటే కొనసాగే కార్యక్రమాలు కాదు కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇట్టి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని,సమాజంలో ఉన్న చెడు తొలగి మంచి రావాలంటే ఇటువంటివి ఎంతో



అవసరంఅన్నారు. అనంతరం టీజీవి కళాక్షేత్రం కర్నూలు వారిచే సై సై సైరా నరసింహారెడ్డి పద్య నాటకం చూపరులను ఎంతగానో



ఆకట్టుకుంది. తర్వాత రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్దమేరంగిపార్వతీపురం మన్యం జిల్లా వారు నటించిన యమతీర్పు సాంఘిక నాటికను ప్రదర్శించారు.నటీనటులకు సాంకేతిక నిపుణులకు అతిథులచే శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక బహుమతులను షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళరామచంద్రరావు,అధ్యక్షుడు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ,సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గా అభివృద్ధి కి కృషి చేస్తా









ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు హాజరైన ఎమ్మెల్యే కుంభం ఎంపి,చామల

అదనపు కలెక్టర్ వెంకరెడ్డిసబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డితహసీల్దార్ సేకూరి జగన్ మోహన్ముస్లిం మత పెద్దలుబాఖియతుల్లాహ్

జుబెర్ ముఫ్తిముస్లిం మైనారిటీ ల

వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం

ముస్లిం మైనారిటీ ల సంక్షేమానికి శాయశక్తుల కృషి చేస్తా – కుంభం అనిల్ రెడ్డి ఆప్

కా భాయ్ హై

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిద్వారా రంజాన్ తోఫా పంపిణి చేశాప్రస్తుతం భువనగిరి ఎమ్మెల్యే గా మీ తోడుగా ఉన్నా.. మీతోనే ఉంటా...

ముస్లిం సోదరులందరికి ఈద్ ముబారక్– ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి, మార్చ్ 15(ప్రజాజ్యోతి)**

ముస్లిం మైనారిటీ ల వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భువనగిరి, నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణం లోని,వై ఎస్ ఆర్ గార్డెన్ లో ప్రభుత్వం, తరపున,ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు.ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ముస్లిం మైనారిటీ ల పక్షాన ఉందని కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ముస్లిం మైనారిటీ లను అనగ తొక్కాలని అది ఎప్పటికి జరగదని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు భువనగిరి నియోజక వర్గంలోని ముస్లింలతో,ఎంతో ఆత్మీయత తనకు ఉందన్నారు.అనిల్ కుమార్ రెడ్డి ఆప్కా భాయ్,హయ్ అంటూ ఉర్దులో ప్రసంగం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు... ముస్లిం మైనార్టీలకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి తోడుంటానని హామీ ఇచ్చారు.భువనగిరి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం లాగా భావిస్తానని తెలిపారు.ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి,గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మున్సిపాలిటీ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,తహసీల్దార్ సేకూరి జగన్ మోహన్ ప్రసాద్ టి,ఎన్ జి,ఓ,రాష్ట్ర చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మత పెద్దలు బఖియతుల్లాహ్,జుబెర్ ముఫ్తి,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ మాజీ డీసీసీ అధ్యక్షులు ఎండీ మజహర్, కౌన్సిలర్లు జహంగీర్ బురాన్, మైనారిటీ నాయకులు అతహర్,ఆబెద్ అలీ,వసీమ్ సమీర్,అఫ్రోజ్ ఇంతియాజ్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.



# కాన్సీరామ్ ఆశయాల కోసం పోరాడాలి...!

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ మార్చి 15,( ప్రజాజ్యోతి ):**

బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) వ్యవస్థాపకుడు, దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకుడు కాన్షీరామ్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. కాన్సిరాం జయంతి సందర్భంగా ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,పలు సంఘాల నాయకులతో కలిసి పట్టణంలోని నార్కట్ పల్లి – అద్దంకి హైవే పై జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్షీరామ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాల నుండి స్ఫూర్తి పొంది, సమాజంలో మార్పు కోసం ఉద్యమించారన్నారు. బహుజనుల (దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలు) సంక్షేమం కోసం 1984లో బిఎస్పీని స్థాపించి, ఓటు మనది – సీటు మనది అనే నినాదంతో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. సామాజిక న్యాయం కాకూడదు, సామాజిక పరివర్తన కావాలని ఆయన నమ్మారు, అంటే పాలకులను మార్చడం ద్వారానే సమాజం మారుతుందని బోధించారన్నారు.

మనం ఓట్లు వేయడమే కాదు,ఓట్లు వేయించు కునే స్థాయికి ఎదగాలని చెబుతూ, అణగారిన వర్గాలను ఏకం చేసి, ఉత్తరప్రదేశ్‌లో బహుజన ప్రభుత్వాన్ని తీసుకురా వడంలో కీలక పాత్ర పోషించారన్నారు. జీవితాంతం వివాహం చేసుకోకుండా, స్వార్థం లేకుండా బహుజనుల ఆత్మగౌరవం కోసం బతికిన మహనీయుడని ఆయన అన్నారు. కాన్షీరామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, సమానత్వం, గౌరవం కోసం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైననివాళులన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కౌన్సిలర్ ఎ.అశోక్ నాయక్, బిసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం





శ్రీనివాస్, దాసరాజు జయరాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, నాగేష్, వైహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, డిఎస్పి నాయకులు తరి ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ ఎస్కె.జానీ, దళిత బహుజన సంఘాల నాయకులు మొండికత్తి లింగయ్య ,రవిరాల అంజయ్య, ఎండి.ఫారుఖ్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా రవినాయక్ ఎన్నిక

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి ):**

కార్మిక సంఘం సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శిగా మిర్యాలగూడ మండలం భగ్య గోపసముద్రానికి



చెందిన రవి నాయక్ ఎన్నికయ్యారు. నల్లగొండలో 14న జరిగిన సిఐటియు జిల్లా 13వ మహాసభలలో రవినాయక్ ఎన్నిక జరిగినది. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు కార్మికులను సమీకరిస్తామన్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు కార్మిక సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాలకులుఅవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కార్మికులను ఐక్యంగా సమీకరించి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సిఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

## -ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ,మార్చి15, ( ప్రజాజ్యోతి ):**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని 36వ వార్డు కాంగ్రెస్ నేత అబ్దుల్లా ఆధ్వర్యంలోఆదివారం రాత్రి మెయిన్ బజార్ లో గల మస్జిద్– ఏ– సారాయే మీర్ ఆలం (పెద్ద మస్జిద్) లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,(బిఎల్ఆర్) మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకుశుభాకాంక్షలు తెలియజేశారు. సోదర భావానికి ప్రతిక ఇఫ్తార్ విందు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గుడిపాడి నవీన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,కోడి రెక్క ఇంద్ర కుమార్, కౌన్సిలర్లు అడోత్ అశోక్,ఫారూఖ్ ఇమ్రాన్, అయుబ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి అస్లాం,నజీమ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, సలీంతోపాటు సమీఖాద్రి,నాహీద్, జహంగీర్ అలీ, ముజీబ్,ఆరిఫ్అలీ,కరీం,జానీ, ఖాదర్, నజీర్, మోహిద్, 36 వార్డు కాంగ్రెస్ యూత్ నాయకులుషేక్ షాదుల్లా, రజాక్,హుస్సేన్,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.





# బహిరంగ ప్రకటన

**నల్గొండ మార్చి 15 (ప్రజా జ్యోతి)**

ఇందుమూలముగా సామాన్య ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న ఆస్తికి సంపూర్ణ యజమాని అయిన నా క్లయింట్ శ్రీ గొల్లూరి యుగంధర్ , తండ్రి చెన్నయ్య, సదరు ఆస్తిని తనఖా పెట్టి, బ్యాంకులు,ఆర్థిక సంస్థల నుండి రుణం పొందాలనుకుంటున్నారు. ఒకవేళ ఎవరికైనా సదరు ఆస్తిపై ఏవైనా అభ్యంతరాలు,హక్కులు, ఆనక్తులు, వివాదాలు ఉన్నట్లయితే, ఈ ప్రకటన వెలువడిన తేదీ – నుండి 7 రోజులలోపు దిగువ సంతకం చేసిన వారికి తెలియజేయగలరు. అలా చేయని పక్షంలో తదుపరి ఎటువంటి వాదనలు, అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు అనుకూలంగా సదరు ఆస్తిని తనఖా పెట్టి లావాదేవీని పూర్తి చేస్తారు.

ప్రాపర్టీ షెడ్యూల్

ఎస్ ఆర్ ఓ నల్గొండ కింద డోర్ నంబర్ 4-11-537/ఏ14, పిటిన్ నంబర్ 1042107341, వార్డ్ నంబర్ 4, బ్లాక్ నంబర్ 11, సూర్యవంశీ కాలనీ సమీపంలో, నల్గొండ పట్టణం మరియు మునిసిపాలిటీ, నల్గొండ మండలం మరియు జిల్లా, నివాస గృహం. నల్గొండ, 106.00 చదరపు గజాల విస్తీర్ణం = 88.62 చదరపు మీటర్లు మరియు 310 చదరపు అడుగుల పునాది ప్రాంతం. దీని సరిహద్దులు: ఉత్తరం: 15.0” వెడల్పు రోడ్డు, దక్షిణం: గంట పరమేష్, తూర్పు: చింతల లక్ష్మణ్ ఇల్లు, పశ్చిమం: మమత ఇల్లు

పి.యాదయ్య – అడ్వొకేట్
8-1-373, రైల్వే స్టేషన్ రోడ్,
క్రాంతి నగర్ కాలనీ, నల్లగొండ – 508001
మొబైల్: 7893922474

# ఘనంగా చరిత శ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

## అన్ని రకాల వైద్య సేవలు అందించబడును...

## డాక్టర్ పుల్లారావు, డాక్టర్ పెండెం శంకర్

నల్గొండ మార్చి 15 (ప్రజా జ్యోతి)

నలగొండ పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో నటరాజ్ టాకీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చరిత శ్రీ హాస్పిటల్ ను స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ పెండెం శంకర్ కలిసి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఆస్పత్రి ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ పెండెం శంకర్ (బోట్టుగూడ నిపుణుడు) మరియు డాక్టర్ (జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటిస్ నిపుణుడు) ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు, డయాబెటిస్ సంబంధిత చికిత్సలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అదేవిధంగా వారి స్నేహితులు ఇంటర్ బ్యాచ్ మెంట్స్ కూడా రావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.






స్థానిక ప్రజలు ఆస్పత్రి ప్రారంభాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి ఉచిత వైద్య సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెండెం శంకర్ కుటుంబ సభ్యులు,చిలకరాజు విష్ణు, రవి, బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణవృద్ధాశ్రమంలో ఘనంగా ముకేశ్ పుట్టినరోజు వేడుకలు

నార్కట్‌పల్లి, మార్చి 15 ( ప్రజా జ్యోతి ) సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ చైర్మన్ బొల్లగిరి ముకేశ్ ఆదరణ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు ఆదివారం నార్కట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఆడంబరాలకు పోకుండా, సేవా దృక్పథంతో తన పుట్టినరోజును జరుపుకోవాలని నిర్ణయించుకున్న ముకేశ్ , స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నాడు తోటివారికి సాయపడడం, ముఖ్యంగా పెద్దల ఆశీస్సులు తీసుకోవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు




చేపట్టి పేదలకు అండగా ఉంటాం అని ఆయన అన్నారు. ఆశ్రమ నివాసితులకు స్వయంగా భోజనం వడ్డించిన ముకేశ్, వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో ముకేశ్ గారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని వృద్ధులతో సమయాన్ని గడిపారు. ఆశ్రమ నిర్వాహకులు ముకేశ్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,మార్చి15(ప్రజా జ్యోతి)

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.పట్టణంలోని టైమ్స్ పాఠశాలలో శనివారం రాత్రి వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ తో పాటు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.మెరుగైన విద్యాబోధనను అందించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.చిన్నారుల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్



రాజా రమేష్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ ముచ్చర్ల సీనయ్య,సీఐ సతీష్ రెడ్డి,కౌన్సిలర్లు చేరుపల్లి ముత్యాలు,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు మన మఠంపల్లి వాసి ఎంపిక

## జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు మన్నెం సీతారాంరెడ్డి ఎంపిక

మఠంపల్లి మార్చి 15 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామానికి చెందిన మన్నెం సీతారాంరెడ్డి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఏఐసిఎస్) జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపికల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఆయన,ఈ నెల 20 నుండి 25 వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ పోటీల్లో మన రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.సూర్యాపేట జిల్లా నుండి ఇతను ఒక్కడే ఎంపిక కావడం విశేషం.ప్రస్తుతం ఆయన చిలుకూరు మండలం (పాలే అన్నారం) నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.



### ప్రస్థానం

మన్నెం.వెంకటరెడ్డి -సరోజనమ్మ దంపతుల మొదటి కుమారుడు అయిన సీతా రాంరెడ్డి ప్రస్థానం లో ఆయన వివరిస్తూ సాంకేతిక విద్య( ఎంపీఏ )ను అభ్యసించిన ఆయన క్రీడల వైపు మనసంతా ఉండేదని, పూర్తి చేసినప్పటికీ,ఆటల మీద ఉన్న మక్కువతో క్రీడలపై మమకారం కలిగి ఉండేదని,అదే సమయంలో ప్రభుత్వ వ్యాయామ శిక్షకుల వీటి కు సంబంధించిన డిస్సి2003,నోటిఫికేషన్ విడుదల కావడం,ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఓపెన్ కేటగిరీలో 4వ ర్యాంకు సాధించి వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం తో వ్యాయామ ఉపాధ్యాయునిగా ప్రస్థానం ప్రారంభించారు.ఈ ప్రయాణం లో సామాన్య పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన తన విజయం వెనుక తల్లిదండ్రుల తో పాటు కుటుంబం యొక్క కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ విజయం తల్లిదండ్రులకే చెందుతుందని పేర్కొన్నారు.

### శిక్షకుడిగా సరికొత్త బాట

తాను ఎంచుకున్న రంగంలో మరింత సేవలు అందించే గొప్ప అవకాశం రావడం తో తాను పుట్టిన గ్రామంతో పాటు విధులు నిర్వహించిన ప్రతీ చోటా ఆయన ఎందరో క్రీడాకారులకు వాలీబాల్ ఆటలో అత్యున్నత శిక్షకుడిగా మారారు.ప్లేయర్‌గా, కోచ్‌గా, రెఫరీగా వాలీబాల్‌కే అంకితమైన ఆయన ఎంపిక పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది

### ప్రతిభకు పట్టాభిషేకం

ప్రస్తుతం తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (పిజిపిఈటివి) సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన అంచెలంచెలుగా ఎదిగారు.2023 సెప్టెంబర్ 5న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా “జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ” అవార్డును అందుకున్నారు.ప్రతి సంవత్సరం వేసవిలో దాతల సహకారంతో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ, ఎంతోమంది గ్రామీణ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ క్రీడాకారుడిగానే కాకుండా, క్రీడా రంగానికి కృషి చేస్తూ జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం ప్రతిభకు పట్టాభిషేకం అని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు సీతారాంరెడ్డి ఘనతపై తన స్వంత ఊరు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తాను ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి,పాలే అన్నారం సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు,టీజీపిఈటివి సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగే పోటీల్లో ఆయన విజయం సాధించి రావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

